# పెళ్ళి ప్రేమ

"శాస్త్రి"

రామారావు వేసవిశలవులకి మామయింటికి వెళతానని పట్టుపట్టుకొని కూర్చొన్నాడు. వెంకన్న పంతులకి మామగారింటికి వెళ్లడానికి అనేకకారణాలవల్ల యిష్టంలేదు. అసలు మొదట విశాఖపట్నంనుండి కాకినాడవరకూ రెయిలు ఖర్చులకీ, చిల్లర ఖర్చులకీ డబ్బు యివ్వాలనీ తర్వాత వాళ్లింటికి వెళితే ఆదుబారా ఖర్చులు, ఆ తమాషా పోకులు, ఆ కులాసాలు అవన్నీ అబ్బిపోతాయి యని భయంగావుంది. వెంకమ్మకి ఎలాగైనా నత అన్నయ్యతో సంబంధము కలువుకొందామని ఉండడంచేత పెరుగుతున్న తన పిల్లవాణ్ని పంపించడం చాలామంచిదని వుద్దేశపడి, ఎలాగయితేనేమి రాద్ధాంత సిద్ధాంతములు మీద నాలుగు రాత్రుళ్లు పడకగదిలో చర్చలతో రామారావుకి 15 రుపాయలు యిచ్చి కాకినాడ పంపించింది. వెంకన్న పంతులకి కుర్రవాడికి సిగరెట్లూ అవీ ఎలాగా యీ కాకినాడ ప్రయాణంతో అభ్యాసం అవుతా యని నిశ్చయించుకొన్నాడు.

కాకినాడలో అక్కడ మామగారూ, వాళ్లపరిశుభ్రమయిన యిల్లూ, భోజనమూ, యింట్లో మామకూతుళ్ల సంభాషణలూ, వాళ్లనవ్వులూ రామారావుకు నరకంనుండి స్వర్గానికి వచ్చిపడినట్లయింది. అంతమంది ఆడపిల్లలలో మెలగడం ఎలాగో బోధపడింది కాదు. ఉక్కిరిబిక్కిరి అయిపోయినట్లువుంది వాడికి. వాళ్లు ఏదో హాస్యంచేస్తూవుంటే సిగ్గుచేతా మొగమాటంచేతా సరి అయిన వాక్చాతుర్యము లేకపోవడంచేతా బిక్క మొగం వేసేవాడు. పుస్తకాలూ, నోట్సులూ కంఠతాపెట్టి పరీక్షలలో మార్కులు తెచ్చుకోడమే వచ్చిందికాని నలుగురిలోనూ తమాషాగా కులాసాగా నేర్పుతో మాట్లాడే చురుకుతనమూ చమత్కారమూ లేకపోయింది. చిన్నపిల్ల "సౌదామిని" "ఆడదాని లాగ వుంటావేమిటి" అని వెక్కిరించింది కాని నాలుగయిదు రోజులలో అలవాటు పడ్డాడు. రోజురోజుకీ తన మనస్సులో కొత్త తెలివి, తేట, మాటా, వుద్దేశాలూ, నేర్పులూ కలుగుతున్నట్లు గ్రహించుకొన్నాడు రోజుకి రెండుమార్లు స్నానం చెయ్యడమూ, నాలుగయిదుమార్లు సబ్బుతో మొగం కడుక్కోడం ఎప్పుడూ దువ్వుకొని అందంగా వుండడానికి ప్రయత్నించడమూ క్రమేణా అలవాటయింది. మామగారింట్లో 'భారతి' 'ఉదయని' మొదలగు పత్రికలు వుండేవాట్ని తీసి

కొని చదువుతూ వుండేవాడు. తన తల్లి దండ్రులూ, చెత్తకుప్పలాంటి యిల్లూ, పిల్లల రోదనాలు, అవన్నీ తాత్కాలికంగా మరచి పోయేడు. ప్రతీరోజు గ్రామఫోను సంగీతం వినేసరికి రామారావు హృదయంలోవున్న సంగీతనాడులన్నీ తెలివిపొంది ఏకీభవిటీని పొందేయి ఒకనాడు సాయంత్రం సంధ్యాకాలంలో డాబాయెక్కి తాను మెల్లగాపాడడం ప్రారంభించేడు. తాను అంతబాగా పాడగలనని వానికి యింతవరకూ నమ్మకంలేదు. ఇంట్లో ఎప్పుడుపాడినా వెంకన్నపంతులు చురచుర లాడేవాడు. 'చదువు అక్కరలే...' అని లేచేవాడు. చదువు లోపడిపోవడంచేత సంగీతాన్ని పాడిఆనందించడానికి టైమేలేకపోయింది. ఇప్పటికి తెలిసికొన్నాడు తనకి సంగీతంలో జ్ఞానమూ ఆసక్తీవుందని. 'అబ్బో! బావ బాగానే పాడతాడే' అందిరాణీ. రాణీకి పదహారేళ్లువుంటాయి. చాలా ఏపుగా పెరిగినపిల్ల కిలకిల నవ్వుతూ పరికిణి కుచ్చెళ్లతో నాట్యంచేస్తూ వున్నట్లువుండేది. రామారావుని ప్రపంచంలో యింతవరకూ ఎవరూ కాంప్లిమెంటు చెయ్యలేదు. ఇంట్లో తండ్రీ, బళ్లోఉపాధ్యాయులూ అందరూ వాణ్ని అణచడానికే ప్రయత్నించారు. చదువుకొంటున్న కొద్దీవాంఛించడమన్నా, తన యిష్టంవచ్చినట్లు చెయ్యాడమన్నా భయంకలుగుతోంది వాడికి. తండ్రి చెప్పిన మంచిపనులు, తల్లి బోధపరచిన భయభక్తులు, పుస్తకాలలో చదువుకొన్న నీతులు, యివన్నీవాడి జీవితంలో ఆచరణలో పెట్టడానికే కాలం చాలకుండావుంది. చదువుకొంటున్న కొద్దీ తన అవివేకాన్ని గుర్తించుకొన్నాడు. లోకంలో తాను అందరికంటే వట్టి అమాయికుడనీ, వెర్రిబాగులవాడని వాళ్లనాన్న తిట్టినట్లు వాడిమెదడుకి బాగా పట్టి Inferiority Complex తో బాధపడేవాడు.

రామారావు మామ ఆఫీసునుండి పని చేసికొనివచ్చాడు. రాజూ, రాణీ, విజయలక్ష్మి, లలిత, కమలా, సౌదామినీ అందరూ వచ్చి నాన్నగారి పక్కను బెంచిమీద కూర్చున్నారు. వాళ్ల అమ్మ గబాగబావచ్చి భర్తకి కాఫీ అందించింది. పిల్లల్ని అందర్నీ చూసి.

'ఏమిటి యిలాగ యీగలులాగ మూగేశారేమిటి ?

'ఒసే రాజూ నీకూ చిన్నతనమే!' అని కోపంగాచూసింది. చిన్నపిల్ల సౌదామినితప్ప అందరూ గెంతుకుంటూ వెళ్లిపోయేరు. రాజు మాత్రం తన పెళ్లిగురించి యివాళ తన తల్లిదండ్రులు మాట్లాడుకొంటారని గ్రహించుకొని అమ్మ మొగం చూస్తూవెళ్లిపోయింది.

రాజుకి 17 ఏళ్లు. పెద్దదయ్యి నాలుగుసంవత్సరాలయింది. ఒక్కొక్క ఏణ్ణర్థం కాలీ చొప్పున వరసగా ఆరుగురు కూతుళ్లనుకన్నది రామారావు అత్త. ఆఖరు దానికి ఎనిమిదిఏళ్లు. కానుపు ఎత్తిపెట్టి దుక్కలాగ బలిసిపోయింది ఆవిడ. రాజూ,రాణీ, విజయలక్ష్మి(విజయ అని పిలుస్తారు) ముగ్గురూ పెళ్లియీడులోఉన్నారు. అందులో రాణీ మరీ వ్యగ్రతగా పెరిగిపోతున్నాది. విజయలక్ష్మి పదకొండేళ్లకే పెద్దదయి

పోయింది. అందుచేత రామారావు అత్తగారికి చాలా బెంగగావుంది. మేడమీద నిలుచుని వస్తూపోయేవాళ్లని తనకూతుళ్లు అదేపనిగా చూస్తూవుండడం చాలా కంటకంగావుంది. ఒక నాడు వీధిలో ఎవడో రౌడీవెధవ 'ఈ యింట్లో గుంటలు హెచ్చుగావున్నార్రో !' అనడం ఆవిడకి వినిపించింది. ఆవాళనుండి ముగ్గురు పెద్ద కూతుళ్లకీ వేగరంగా పెళ్లిళ్లు చెయ్యడానికి ప్రయత్నిస్తోంది. తమ శాఖలోవున్న స్కూలు ఫైనలు ప్యాసయిన కుర్రాళ్లందరీ పేర్లూ, వాళ్ల 'విలువలూ, రోజూ భర్తతోవిమర్శన చేస్తోంది కొసకి మేనరిక సంబంధమే బాగుందని నిశ్చయంచేసికొని, భర్తచేత తన మేనల్లుడికి వుత్తరం వ్రాయించింది. రమ్మని-ఇన్నాళ్లులాగా చనవుతో మాట్లాడకూడదనీ, రామారావు కనబడినప్పుడల్లా తలకాయవంచుకోవాలని చెప్పింది వాళ్ల అమ్మ రాజుకి. రామారావు దగ్గరకు ఒక్క రాజుచేతే ప్రత్యేకంగా కాఫీపంపించేది. అలాంటప్పుడు రామారావు రాజుమీద ప్రేమలోపడి తప్పకుండా పెళ్లిచేసుకుంటాడని. ఆవిడ అనుకొన్నట్లుగానే వేగరంగానే వలలో పడ్డాడు. కాని రాజూ, రాణీ' విజయలక్ష్మి ముగ్గురూ బాగానేవున్నారు. ఎవర్ని ప్రేమించడమో బోధపడలేదు. ముగ్గుర్నీ ప్రేమించలేదు కదా ! ప్రేమించకూడదు. రామారావు అత్తగారు వాడికి రాజుమీద దయకలిగేటట్లు పరిస్థితులు కల్గిస్తోంది-కాని తన రెండో 'కూతురు రాణీ ప్రవర్తన ఏమీ నచ్చలేదు. రామారావుతోనవ్వుతూ కేరుతూ వాడిని అదోరకంగా చూస్తోంది-ముద్దుచేత తన పిల్లలు మరీ మరీ స్వేచ్ఛమీరిపోయి, సిగ్గూలజ్జాలేకుండా తయారయిపోయేరు అని విచారించింది భర్తతో 'రామారావును పలకరించేరా !' అంది రామారావు అత్త.

'ఆ !'

'నిక్షేపంలాగున్నాడు ఈ యేడు ఎప్ఫే పరీక్ష కెళుతున్నాడుగా ! కుర్రాడు బుద్ధిమంతుడు. చదువుకొనే రకం కొంచెం నీరసంగా వున్నాడు అంతే !

'ఒక రెండేళ్లు ఆగకూడదూ !'

'కిరస్తానీవాళ్లలో కలిసిపోకూడదూ.

'అయితే ఆకునుకు వెధవకి రత్నంలాంటి పిల్లని యిచ్చేమంటావు !

'మరెక్కడా సంబంధాలులేవండీ ! మీ చెల్లెలు ఉసురుభరిస్తామండీ మరీనీ !'

దాని బుజాలదగ్గరికేనా వున్నాడా ?

'ఆ మరీనీ !'

'అయితే నీ యిష్టం మరి నన్నడక్కు' భార్యాభర్తల సంభాషణ సాగిపోతోంది. రామారావు మామ ఇంట్లో వ్యవహారాలూ, గృహకార్యాలుగురించీ వేటికీ జోక్యం కల్గించుకోడు. తన నూటప్భైయిరూపాయిల జీతంలో నూ 125 రూపాయిలు భార్యాచేతికిచ్చి ఆమె ఆమెమీద సంసారపు పూచీ అంతాపెట్టేడు.

'పోనీ ఏమండీ, రామారావుకి రాణీనే చేస్తే! మరీ మరీఅది వాడితో చెడ్డపోకిరిగా తిరుగుతున్నది.

'చనువు కొద్దీవుంటే పోకిరిగా తిరగడమా? పెద్దదానికిలేకుండా చిన్నదానికి పెళ్లా?

'ఈ వైశాఖంలో ఇద్దరికి సంబంధాలు తెచ్చి పెళ్లిచేదామండి, ప్రయాసమే లేకపోతుందిగా వేరువేరుగా!

'రాణీకి ఈ యేడే పెళ్లి చేదామా? వద్దు తొందరఎందుకే ?. మునిగిపోలేదు.

'మీకు ఏదీ మునిగిపోదూ! రాణీకే ముఖ్యంగా పెళ్లి వేగరంగా చెయ్యాలిసుమండీ!

'బాగుందీ జడ్డివెధవ బుద్ధి! కావలిస్తే రాజును రామారావుకే యిద్దాము'

'అయితే రాణీని జాగ్రత్తగా తిప్పుకోవాలి. రామారావుకూడా దాని మీదేయిష్టం వున్నట్లున్నాడండీ!

'ఆ! ఆ వెధవకి యిష్టంఒకటి!

'బాగా నేవుంది అల్లుడికి గౌరవం!

'నువ్వు గౌరవిద్దూచాలు!

రాజూ, రాణీ యిద్దరూకలసి ఫిడేలుసాధకంచేస్తున్నారు. రాజు చిన్న గళ్లమాలపిల్ల చీరకట్టుకుంది. చెమికీలువేసిన జంపరూ, గుండ్రంగా విచ్చిన కమలంలాంటి మొగమూ, ప్రపంచంలో మగదుర్మార్గులు ఎవరేమిచేస్తారో అన్నట్లు మహా జాగ్రత్తగా సంచరించే ఆమె ప్రవర్తనా చాలా గంభీరంగా వుంటుంది. సాధారణంగా ఎవరితోనూ మాట్లాడదు. రామారావుకి తన్ను పెళ్లిచేస్తారని తల్లిదండ్రులు గుసగుసలాడుకొంటూన్న దగ్గరనుండే రామారావుతో అట్టే మాట్లాడ లేదు. వాడు మొదట మాట్లాడితే తనూ మాట్లాడేది. ప్రశ్నకు సరిగా పరీక్షలో కుర్రాళ్ళు సమాధానం వ్రాసేటట్లు జవాబుయిచ్చేది. రామారావుమాట్లాడకుండానే రాణీ వెయ్యిప్రశ్నలువేసి, ఒకటి అడిగితే లక్ష చెప్పి నవ్వించి గెంతించేది. రాణీ నవ్వులూ, సంభాషణలూ రామారావుకి "అవినీతిగాకన్పించేయి. ఆడపిల్ల తన్నంత చులకనగా మాట్లాడుతుందాయని చాలా దిగులుపడ్డాడు. కాని అసలు రామారావుకి రాణీచూసినా, మాట్లాడినా, చాలా ఆశతో అనుభవించడంచేత ఆమె వేళాకోళాల్ని మరచిపోయేవాడు.

రబ్బరులాంటి ఆమె శరీరమూ, పౌర్ణమ నాడు చంద్రుడులాంటి కాంతీ, పిరుదులువరకూ వ్రేలాడే జడా, పరికిణీ కుచ్చెళ్లతో నాట్యం చేసే ఆమెనడకా-ముఖ్యంగా అరమరా, సిగ్గూ భయమూ, జంకూలేకుండా ఆ నవ్వు, సంభాషణ రామారావుని మనస్సుని చాలా కదలిస్తున్నాయి. కాని యీ ఆకర్షణ వెనకాతల రామారావుకి రాణీనిచూస్తే కొంత అసహ్యమూ, భయమూవుండేవి. తన యింట్లో తను వట్టి అమాయికంగా వు•సుపోడానికి పెరట్లో బాదంచెట్టుఎక్కితే తన తల్లిలాంటిది, కురూపిది,

ఒక పొరుగింటి ఆమెను నీళ్ళుపోసికుంటూవుంటే చూడడానికి ఎక్కేనని రిపోర్టుచేశింది ! తన తల్లి దండ్రులు రహస్యంగాపిలిచి పెడచీవాట్లు పెట్టేరే ! ఇంత గుప్తంగా సిగ్గూలజ్జా కలిగిఉండ వలసిన స్త్రీలుకదా రాణీ యిలాగ ప్రవర్తిస్తున్నాదే ! అసలు కాకినాడలో ఆడపిల్లలందరూ యిట్లాగేఉంటారని ఒకమాటు తన స్నేహితుడొకడు చెప్పేడు. నిజమే రాణీ, కొంచెం కూడామంచిస్వభావం కలదికాదు. అంటే ఒక మోస్తరు 'లంజ' అన్నమాట ! యీ దేశంలోని అందరి పురుషస్వభావాలలోని మానసికదౌర్బల్యమే రామారావులోనూ పనిచేసింది. స్త్రీని పాలిచ్చే ఒక అమాయికమయిన గోవులాగ సరంక్షించబడుతూయున్న యీ వేదపురాణాల భారతదేశంలో 'స్త్రీ' మనిషిలాగ ప్రవర్తిస్తూ పురుషప్రవరులు సహించలేరు! సిద్ధాంతరీత్యా రామారావు 'స్త్రీ స్వాతంత్ర్యవాది' పరీక్షలొస్తే స్వాతంత్ర్యముమీద వ్యాసం వ్రాయవలసివచ్చినపుడు తప్పకుండా వుండాలని గట్టిగావ్రాసేడు. ఒకపూటు లైబ్రరీలో కూర్చొని Getting married లో ఆరు పేజీలు చదవాడుకూడాను. అయినా కుటుంబంలోని వాతావరణప్రభావంచేత స్త్రీలవిషయంలోని మన జాతీయస్వభావాన్ని వదల్చుకోలేకపోయేడు.

కొసకి రాణీతో 'ప్రేమపేచీలో'పడ్డాడు రాణీ తనను ప్రేమిస్తున్నాదా? తనే రాణీని ప్రేమిస్తున్నాడా? ఒకళ్లని ఒకళ్ళు పరస్పరమూ ప్రేమించుకొంటున్నామా? తనకు స్త్రీలనేకాదు స్నేహితుల్ని అయినా ప్రేమించే అంత మానసిక ఔన్నత్యము లేదు. తన తల్లిదండ్రులు బావుండే పిల్లని తీసుకొచ్చి పెళ్లిచేస్తే ఆమెను కామించి నలుగురుపిల్లలుపుట్టినతర్వాత చచ్చినట్లు ప్రేమిస్తాడు. అసలు రామారావు మనస్సులో చైతన్యమేలేదు. ప్రేమయివ్వడానికిగాని సంపాదించడానికీకాని కావలసినశక్తులు ఆనాడే అతని నుండిపోయేయి. చితకబడిపోయిన ఆ మానసిక శక్తులన్నీ లోకవిద్వేషంలోకీ, అసూయలోకీ మారినాయి "పెద్దవాళ్ళలో" అవి నీతిపనులు, గురించి తెలిసికోడంలో గొప్ప శ్రద్ధచూపెడుతున్నాడు ఇప్పుడు.

రాణీని తాను ప్రేమిస్తున్నాడా! ప్రేమ ఏమిటి? ఈ 'ప్రేమ' అనేది నిజంగా భావకవులూ, కొందరు మదోన్మత్తులు చాటుపెట్టుకొని అవి నీతిపనులు చెయ్యడానికి వుపయోగించేపదమే! ప్రేమవట్టి అబద్ధమూ, భేషజమూ, కపటమూ! పోనీ తాను 'రాణీని' కామించి పెళ్లిచేసుకోకూడదూ! కాని తన్ను రాణీ కామిస్తున్నాదో లేదో? అదే వాడికి తెలియలేదు. తాను యింతకుముందు పెరిగిన వాతావరణంలోని స్త్రీలు, యింతచనవుగా తమాషాగా మాట్లాడంలేదు కాబట్టి యిలామాట్లాడుతూవున్న రాణీ తన్ను ప్రేమించే వుంటుంది. నిజానికి రాణీకి రామారావుని చూస్తే నవ్వించాలని కోతిని గెంతించినట్లు గెంతించాలని బుద్ధిపుట్టింది, ఆమె యింట్లో చిన్నప్పుడు నౌఖర్లతో ఎలాగు ఆడుకొనేదో యిప్పుడు అలాగే రామారావుని గెంతిసూ పరిహాసాలు చేస్తోంది. అసలు ఆ హృద

యంలో నీచమయిన 'వివాహం' గురించి తెలియనే తెలియదు! వివాహం, పురుషులతో సంబంధము తెలిసికొన్నప్పుడు ఆ పిల్లలకు అదో గొప్ప ఎలక్ట్రిక్ షాకు వలవలె తగులుతుంది. నీతులనుకొనే అవి నీతిప్రసంగాలలోను, చిన్నప్పటినుండీ 'పెళ్లి' 'పెళ్లి' అని చెవులలో గింగురుమనే మాధ్యమిక తరగతి కుటుంబంలోనూ, morbids ex-psychology లను పొందిన మనుష్యుల గుంపులలోనూ, మెలిగిన రామారావుకి 'రాణీ' మీద యిన్నిబుద్ధులూ, తలపులూ, కల్గేయి.

ఫిడేలు మాస్టర్ వచ్చేడు. సన్నంగా బక్కపలచగా ఉన్నాడు మొగము జిడ్డుగావుంది. ఎగదువ్వడు క్రాపు. పాతిక ఏళ్లువుంటాయి. రామారావు అత్తకి యింత చిన్నవాణ్ని ప్రైవేటుపెట్టడం యిష్టంలేదు. అయినా బాగా పాటచెప్పగలడని ఒప్పుకొంది 'రాజు' పెళ్లికూతురు అవబోతున్నాది కాబట్టి బుర్రవంచుకొని పాటనేర్చుకొంటున్నాది. రాణీ కేరుతూ నవ్వుతూ పాటనేర్చుకొంటున్నాది. రాణీకి మాస్టరుగారు బాగా పాడగల్గినా తనకంటే ఫిడేలు బాగా వాయించలేడని గర్వం! ఎన్నోమాట్లు అంది 'మీరు ఫిడేలు వాయించడం నాదగ్గర నేర్చుకోవాలండీ' అని అలాగే యీ రోజునకూడా అని ఫిడేలు కమాను చెయ్యిదగ్గర పట్టుకొని లాగుకొంది! రామారావు చూచేడు. ఛీ! ఆడది మగవానిచెయ్యి పట్టుకొని అంతమోటుగా లాగుకోడమా! మరీ మరీ! రాణీ ప్రవర్తన మంచిదికాదు. అసలు దానికి వాళ్ల మేనత్త పోలికవచ్చిపడింది. మిల్లుచక్రంలాగ రామారావు బుర్రలో ఆలోచనలు తిరుగుతున్నాయి. రాణీని తాను 'ప్రేమించడు' అంటే పెళ్లాడడు. ప్రేమించడు! ప్రేమించకూడదు. నీచంకాదా? 'లంజని' తాను పెళ్లాడుతాడా? ఎవడుమాత్రం పెళ్లాడుతాడు? రామారావుకి 'రాణీ' కులట, వేశ్య అయిపోయింది. కాని-తన తల్లిదండ్రులు చెప్పినట్లు ఎవళ్లనో పెళ్లాడితే వాళ్ళు దాన్ని దాసిలాగ కోడలుగానే వుపయోగించుకొంటారుగాని తనకు 'భార్య' లాగ వుండేదానికి ఒప్పుకోరు. తాను చదువుకొంటున్న మనిషి. తాను ప్రేమించి పెళ్లిచేసికోకపోతే ఆ తర్వాత తనమనస్సు తిరిగిపోయినప్పుడు కలకాలమూ బంగారంలాంటి తన భావిసంసారం పాడవుతుంది. అందుచేత తన యిష్టంవచ్చినట్లే పెళ్లిచేసుకోవాలి. అయితే రాణీ మంచిదికాదు బాగున్నా. పోనీ రాజువుంది కదూ చాలా మంచిది. బాగుందికూడాను. ఏమీ అదీ బాగానే పాడుతుంది. కొవ్వలినోవల్సు చదువుతుంది. పిల్లలకి బాగానే సంరక్షణ చేస్తుంది. ఇంతకీ-మామగారు వేగరంగా ఉద్యోగం యిప్పిస్తారు. తాను బి.ఏ. మరి చదవక్కరలేదు. మామగారిద్వారా పోలిసు యినస్పెక్టరు సెలక్షనుకి హాజరు అవొచ్చును, పెళ్లిచేసికొని రాజుతో హాయిగా వుండవచ్చును...బైస్కోపు బొమ్మలలాగ తన భావి అంతా చిత్రించుకొంటున్నాడు.

రాజుకి 'నిన్ను ప్రేమిస్తున్నాను' అని రాణీకి 'నిన్ను ప్రేమించలేదు. మీ అక్కయ్యనే ప్రేమిస్తున్నాను' అని రెండు చిన్న చీట్లువ్రాసి వాళ్ల సంగీతపు నోటుబుక్కులలో పెట్టేడు. రాణీ "నిన్ను ప్రేమించలేదు..." అని చదువుకొని కేరుమని గొంతిండి. ఆమ ర్నాడు దానికే మీబోధపడలేదు. రామారావు మనస్సులోని నీచత్వము అయితే అవును కాబోలు ప్రేమించలేదు. కాబోలు పోనీ నాకేమీ అనుకొంది ఆ చిన్న అమాయికమయిన మనస్సు. రాజూ తనకు వ్రాసినచీటీ అతి అప్యాయంగా బాడీ జేబులో పెట్టుకొని రామారావుని చూచినప్పుడల్లా బుర్రవంచుకొని మహాప్రియంగా నవ్వేది. రామారావు అత్త రాజుతో 'నీమొగడు సుమా వాడని' ఎప్పుడూ పురికొల్పుతూ వుండేది. ఒప్పుకోక ఏంచేస్తుంది?

రామారావుకి ఆడవాళ్లగురించి బొత్తిగా తెలీదు. వాడి అప్పచెల్లెళ్ళు యిద్దరూ, వాళ్ల అమ్మా, అన్నిచేష్టలకీ ఆకారానికీ సంభాషణకీ మొగవాడులాగ వుండేవాళ్ళింటిలో వంటవండే దూరబంధురాలు ఒకవితంతవునూతప్ప మరెవ్వర్నీ ఆడవార్ని ఎరగడు. మరి ఎవరితోనూ మాట్లాడ్డం ఎరగడు. రామారావుకి చిన్నప్పుడల్లా పగలు తండ్రి చదువుతోనూ సాయంత్రం తండ్రితో బజారు వెళ్లడానికి, రాత్రి మళ్ళా చదువుకోడం తోనూ అయిపోయింది. స్కూలులో ప్రవేశించిన తర్వాత వాడిబుర్ర అంతా అందరికన్నా ఎక్కువ మార్కులు సంపాదించడములోనే కాలం సరిపోతున్నాది. అయినా వేసవి సెలవుల్లలో మధ్యాహ్నం వాళ్ల తండ్రి పడుకొన్నప్పుడు 'రయిల్వేప్రేమ నవలలు' కొన్ని చదవడంచేత, వాట్లలోని ఆడవాళ్ళపేర్లు, వాళ్ళ గంభీరపవిత్ర ప్రేమగాధలూ' తెలుసును. రామారావు చదువుకొన్న క్లాసులలో ఆడపిల్లలులేరు కాబట్టి అలాంటి సంపర్కము లేకపోయింది.

తన అప్పచెల్లెళ్లు ఎప్పుడూ వెధవకి లోకజ్ఞానం లేదనీ తెలివితేటలు లేవనీ వట్టి జడ్డి పెద్దమ్మ అనీ తిట్టేవారు. అందుచేత వాళ్ళదగ్గర ప్రేమకన్న భయం ఎక్కువగా వుండేది. వాళ్ళు చురుకుగా మాట్లాడి పాటలు పాడేవారు. రామారావుకి వాళ్ళ నాన్న సంగీతంలో మొగవాళ్ళకి సరదావుండకూడదని, చెప్పడంచేత వాడికి చాలాకాలంవరకూ సంగీతం అంటే చికాకుపడేవాడు. చిన్నపిల్లల్ని ఎత్తుకోడంకాని వాళ్ళని లాలించడము గాని బొత్తుగా తెలియకపోవడంచేత రామారావు అప్పచెల్లెళ్ళు వాణ్ని చెడతిట్టేవారు. చిన్నప్పుడు రామారావు ఒకనాడు దొంగ ఆట ఆడుతూ ఒకపిల్లను ముట్టుకొనబోయి గట్టిగా కౌగలించుకొన్నాడు. అమాయికమయిన ఆ ప్రవృత్తినిచూచి రామారావు తండ్రి 'వెధవా, అలాకూడదురా' అన్నాడు. అప్పటినుండే తన చెల్లెళ్ళతోకూడా దగ్గరగా వుండి మాట్లాడ లేకపోయేవాడు. ఆవిధంగా రామారావుకి ఆడవాళ్ళంటే ఒకవిధమయిన భయమూ, అసహ్యామూ, కోపమూ కల్గింది. వాడికి ఆడవాళ్ళు మగవాళ్ళకన్న చాలా

భిన్నమయిన, అగమ్య గోచరమయిన 'దివ్య దయ్యాలు' వంటి వాళ్ళు అని. వారికీ తనకీ ఏవిధమయిన పోలికా లేదని నిశ్చయించుకొన్నాడు. ఇలాంటి అభిప్రాయాలలోనూ, వాతావరణంలోనూ పెరుగుతూ వచ్చిన రామారావుకి మామ యింట్లో అంతమంది ఆడపిల్లల్లో ఆలేడి కళ్ళబెదురు చూపుల్లో మెలగడం ఎలాగో బోధపడిందికాదు.

రాజును 'ప్రేమించడానికి' నిశ్చయించుకొన్ననాటినుండే రామారావుకి ఆడదాన్ని ప్రేమిస్తే చెయ్యవలసిన పని ఏమిటా అని సందేహంవచ్చింది. మొట్టమొదట 'ప్రేమించేను' అని ఒక చీటీ వ్రాసేడు. అంతే కాబోలు ప్రేమించడం అంటే! ఈ మాటు ఒక పద్యంకూడా ఏపత్రికలలోనే దొంగిలించి వ్రాసేస్తే ప్రేమించడం పూర్తి అవుతుంది. ఏమిటిది యీ ప్రేమించడం అంటే? తాను చదివిన రయిల్వే వాఙ్మయంలోని కొన్ని సంగతులు జ్ఞాపకం వచ్చినాయి. ఆ! ప్రేమించడం అంటే కౌగలించుకోడమూ, ముద్దుపెట్టుకోడమూ అని. అంటే రామారావుకి అసలు యీ సంగతులు తెలీవనికాదు. ఆ 'పవిత్ర ప్రేమగాథ' రాలో, చైతన్యంలేక యీ చిన్న సంగతుల్నే మరచిపోయేడు. తప్పకుండా యీ మాటు రాజును కౌగలించుకోవాలి. కాని పెళ్ళి అవలేదే! పెళ్ళికాందీ ప్రేమించకూడదని వుందని జ్ఞాపకంవచ్చింది.

రాణీ, సౌదామిని, కమల, లలితా. అందరూవచ్చి రామారావు దగ్గర కూర్చొని మాట్లాడుతున్నారు. ఒకటే నవ్వులూ, ఒకటే మాటలూ! సినిమాలమీద మాట్లాడుతున్నారు. హిందీ సినిమాలకు వెళ్ళడని ఎప్పుడూ వెక్కిరించేది రాణీ. 'అచ్యుతకన్య చూసేవు' అంది రాణీ. తెల్లమొగంపెట్టి 'ఆవాళమాకు పరీక్షలు' అని కమ్ముకొన్నాడు. 'పోనీకుంకుమ చూసేవూ, ఎంతబాగుంది' అంది. చూడలేదంటే తనకు పరువుతక్కువని 'చూసేనే' అసలు నేనెప్పుడూ తెనుగు ఫిల్ముల‌కి వెళ్ళనేవెళ్ళను. తెనుగు ఫిల్ముల్ని చూడడం ఏమిటి?' అన్నాడు తన ఫిల్ముజ్ఞానం తక్కువదికాదని ఋజువుచేస్తూ. 'నిజంగా వెళ్ళేవూ? అయితే అందులో ఏవేషం ఎవళ్ళు వేసేరు చెప్పూ? అంది. "ఓ కుంకుమా? దానికి నేను వెళ్ళలేదు" అని మళ్ళీ చెప్పవలసి వచ్చింది. దూరంగా చీడీమీద అల్లికపని చేస్తున్న రాజు రాణీ పక్క చూసి పళ్ళుకొరికింది. తనకు కాబోయే భర్తకు కల్గిన అవమానంచూచి తనకు కల్గినట్లుగా.

రాజుకూడా చాలా ప్రేమనవలలు, చదివింది. వాటల్లో మోహనరావంత (తెనుగునవలలో సాధారణంగా కథానాయకుడు మోహనరావు) బాగా లేకపోయినా రామారావు కూడా ఒక మోస్తరుగావున్నాడు. ఇంతకన్న మంచివాడు దొరికేటట్లు కనపడదు. అసలువాళ్ల శాఖ చాలాచిన్నది. అందులో కాస్త సాంప్రదాయం, తండ్రికుద్యోగం, కుర్రవాడికి చదువూ వున్న పెళ్ళికొడుకులు ఎక్కడోకానిలేరు. ఈ పెళ్ళికొడుకుకాదని తాను ఏంచేస్తుంది? కాదని

అల్లవాళ్ళమ్మాయిలాగ ఎవడితోనో లేచి పారి
పోతుందా? అందుచేత రాజు మరి రామా
రావుని ప్రేమించడం మొదలుపెట్టింది. అంటే
అతనిదగ్గర తలకాయవంచుకోడమూ, పైట
సద్దుకోడమూ, భూమికి పాదాల్నిరాస్తూవుండ
డమూ, రామారావుపేరుచెప్పితే మూగగా
వుండడమూఅన్నమాట!

రామారావు ప్రేమించడమంటే ప్రేమలేఖ
ఒకటి పొడుగ్గా వ్రాయడం అని తెలిసికొని ఒక
నాడు దూరంగా షికారుకుపోయి రహస్యంగా
ఒక చెరువుగట్టుమీదకూర్చొని వ్రాసేడు.
కొక్కొండపంతులు గ్రాంథికంలో వ్రాశాడు. ఆ
వుత్తరం ఇట్లా వ్రాశాడు.

"ప్రేయసీ, నా మనంబునీ మనంబునల
యంబగుటంచేసి మనిద్దరమునుంగూడ ధన్యుల
మయినాము. ఏదివ్యముహూర్తంబున మదీయ
మనస్సుమీద నీ దివ్యనేత్రంబుల కటాక్షవీక్ష
ణంబుల ప్రసరించితివో ఆదినమే మనిద్దరకూ
గాంధర్వవరిణయంబు జరిగెననుటలో సందియ
మేమున్నది? ఆ క్షణంబునుండి యూనీవేనాకు
నిక్కంపుభార్యవు. నీ మధుర మధురతరమయిన
ప్రేమసుధారసమును గ్రోలుచుండుటకు ఉవ్వి
ళ్లూరుచున్నాడు."

ఆమె అంగాల్ని వర్ణిస్తూ వ్రాస్తే పోకిరీగా
వుంటుందేమో అనుకున్నాడు. ఎక్కడయినా
రహస్యంగా కలుసుకొమ్మని వ్రాద్దామను
కొన్నాడు. Subeonscions ఒప్పుకొందికాదు.
ఉత్తరం చదువుకొన్నతర్వాత తను రాజుని
కామించలేదనీ, దివ్యంగా, పవిత్రంగా, గంభీ
రంగా, హృదయంతో ప్రేమిస్తున్నానని నిశ్చ
యించుకొన్నాడు.

ఆ మర్నాడు సాయంత్రమే రామారా
వుఅత్త రాజునుతప్ప తక్కినవాళ్లందర్నీ ఏదో
మిషపెట్టి పక్కయింటివాళ్ళకి పంపించి రాజు
చేత రామారావుకి ఫలహారంపంపించింది. రాజు
మొగుడిదగ్గర ఎలాగ నిలబడాలో అలాగే నిల
బడింది. రామారావు మాట్లాడలేదు. ఈ
దేశంలో ఆడవాళ్ళతో మాట్లాడం ఒక పెద్ద
సమస్య అయినా వైరి ప్రబంధాలూ, నాడియా
స్టంటుఫిల్ములూ చూడడంచేత కొన్ని శృంగార
భావాలూ, పశుకామం, ఆ నవలలో కొంత
వుంది. రాజును వొంటరిగా చూసినప్పుడు ఆ
భావనే పనిచేసింది. ఆమెను తాకబోయేడు.
పారిపోబోయింది. ఆమె చీరకొంగు పట్టుకొని
కాఫీ త్రాగుతున్నాడు. ఎవళ్లూ మాట్లాడరు.
రాజుకి సిగ్గూ లజ్జా. రామారావు అంతటి అవి
నీతిపని చెయ్యలేడు. రామారావు క్షనత్రివాని
లాగ సాహసించి సాహసించి నిన్ను ప్రేమిస్తు
న్నాను." అన్నాడు 'నేనూనూనిన్ను' అంది.
రాజు ఎదురుగుండావున్న ఇటికలగోడతో
టామారావు దగ్గరగా ఆనుకోబోయేసరికికల్లా
యిట్లొంచి 'రాజూ' అని పిలుపువచ్చింది.
రాజు వెళ్లిపోయింది. పట్టుకొన్నపైటకొంగు

గా విదిలించుకొని. ఆకలిగొన్న వెర్రినక్క లాగ రామారావు చూస్తూ నిలుచుండిపోయేడు. రామారావు చేప అత్తగారు వేసిన గాలానికి బాగా చిక్కున్నాడు.

విశాఖపట్నంలో రామారావు తండ్రి నూతిదగ్గర కాళ్లుకడుక్కుంటూ అనుకుంటు న్నాడు. 'అన్నా, గొప్ప తప్పుపనిచేయించేసేం పెద్దవాడిచేత! ఇక మరి లాభంలేదు. ఆ భోగం గూడెంలోకి దూరినతర్వాత మనిషన్నవాడు పైకి వచ్చేదేమిటి? ఆ లంజముండలలో ఎవ ర్తోనో ఒకర్తిని వీడికి కట్టకతప్పదు. యింతకీ ఈముండనిఅనాలి. ఎందుకో అంతపేగు! వెధవ పేగు! మేనరికమట! మరి లాభంలేదు. వట్టి పోకిరీవెధవ అయిపోయి వూరుకొంటాడు వాడు తప్పదు"

భార్యా పోరుపడలేక, కట్నానికి ఆశపడీ కొసకి ఎట్లాగో పద్దెనిమిదివందలుకట్నం లాంఛ నాలతో ఒప్పుకొన్నాడు. నూటవేభైరూపాయిల జీతగాడు అన్నయ్యతో వియ్యంపొందిన తన అదృష్టానికి రామారావు తల్లి పొంగిపోయి ఆం జనేయస్వామికి పెళ్లి అవగానే పాతిక కొబ్బరి కాయలు కొట్టించింది. తర్వాత కాపురంలో రామారావు, రాజూ దైనందైనిక సంసారిక దెబ్బలాటలతో, బంధువులందరిలోనూ ఆదర్శ ప్రాయంగా సంసారం గడుపుకొన్నారు.

